


స్వేచ్ఛ ఎవరి నుండి ఇవ్వబడదు,
మనకు మనమే తీసుకోవాలి.
- సుభాష్ చంద్రబోస్


REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్ అక్షరమే ఆయుధం ✍

www.Janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 సంచిక : 143 ఎడిటర్ : నరేష్ సాకే వార సంచిక : ( 23 - 04 - 2023 ) పేజీలు : 7


## ఇస్లాం విద్య, ధార్మిక సంస్థలకు రూ. 25 లక్షల విరాళాలు

న్యూస్ ( జనస్వరం ) : కులాలు, మతాలకు అతీతంగా అందరం కలిసి పనిచేస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు పేర్కొన్నారు. వ్యక్తులు చేసే తప్పులను కులానికో, మతానికో అంటగట్టడం సరికాదని అన్నారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే ముస్లిం నివసిస్తున్న ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెడుతుందని స్పష్టం చేశారు. పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా విజయవాడ, మంగళగిరి, అమరావతి ప్రాతాలకు చెందిన పలువురు ముస్లింలు ఆదివారం ఉపవాస దీక్ష విరమణ అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారిని హైదరాబాద్ లో కలిశారు. వారికి పండ్లు, పానీయాలు అందచేశారు. ప్రతి ఏకాదశికి సాయం సంధ్య వేళ ప్రత్యేక పూజలు చేస్తారు. ఆదివారం చైత్ర మాసం, కృష్ణ పక్ష ఏకాదశి పూజలు అనంతరం పవన్ కళ్యాణ్ గారు ముస్లిం సోదరులను ఆత్మీయంగా పలకరించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "ఏ మతం, కులంలో పుట్టాలనే ఛాయిస్ మన చేతుల్లో లేదు. ఏ మతం, కులంలో పుట్టినా మానవత్వంతో జీవించడం మాత్రం మన చేతుల్లోనే ఉంది. భగవంతుడు దృష్టిలో మనందరం సమానమే. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే కుల, మతాలకు అతీతంగా పేదరికం పారదోలడం మీద దృష్టిపెడతాము. ముఖ్యంగా గుంటూరులో తీవ్ర లక్షణాలున్న డయేరియా వ్యాపించినప్పుడు ఆ ప్రాంతంలో పర్యటించాను. ముస్లింలు నివసిస్తున్న ప్రాంతాల్లో కనీస మౌలిక వసతులు లేవు. మేము అధికారంలోకి రాగానే ముందుగా ముస్లింలు నివసిస్తున్న ఏరియాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలనే ప్రణాళిక ఉంది. అదే విధంగా వారి జీవన స్థితిగతులు మెరుగుపరచడంతోపాటు, చక్కటి విద్య వైద్యం అందించాలనే ఉద్దేశం ఉంది. వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్న విషయం నా దృష్టికి చేరింది. ముస్లింల కోసం ఉద్దేశించిన ప్రత్యేక పథకాలు అమలు కావడం లేదు. వీటన్నింటిపై జనసేన సమగ్ర చర్చ చేపడుతుంది" అన్నారు.

రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఇస్లాం విద్య, ధార్మిక సంస్థలు, ప్రార్థనా స్థలాలకు రూ.25 లక్షల విరాళం అందించారు పవన్ కళ్యాణ్ గారు. ఇందులో భాగంగా ఆదివారం విజయవాడకు చెందిన దారుల్ ఉలుమ్ హలేమియా వెల్ ఫేర్ సొసైటీకి రూ.5 లక్షలు, అమరావతికి చెందిన జామియా అతీఖుర్ రహమాన్ లిల్ బనాత్ ఎడ్యుకేషన్ సొసైటీకి రూ.5 లక్షలు, మంగళగిరిలో జనసేన పార్టీ కార్యాలయానికి సమీపంలో ఉన్న మసీద్ ఎ నూర్ కు రూ.5 లక్షలు విరాళం అందించారు. అలాగే కర్నూలు దర్గాకు, కడప మసీదుకు చెరో రూ. 5 లక్షల చొప్పున పార్టీ తరఫున విరాళం అందించే బాధ్యతను పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు అర్హంఖాన్, పార్టీ ప్రతినిధి అబిద్ లకు అప్పగించారు.



అమరావతి నుంచి వచ్చిన శ్రీ షేక్ అబ్దుల్ మస్తాన్ వలి మహ్మద్ ప్రవక్త చెప్పిన ప్రవచనాలను చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ఈ విధంగా చెప్పారు... "సమాజంలో దౌర్జన్యం చేసే వాడికి, గురయ్యేవాడికి సహాయం చేయమని ప్రవక్త చెప్పారు. దౌర్జన్యం చేసేవాడికి సాయం ఏమిటీ? అంటే అతని దౌర్జన్యాన్ని నిలువరించేలా చేయి పట్టుకోవడం కూడా అతని సాయమే. తద్వారా సమాజాన్ని కాపాడటమే నిజమైన మేలు. ఇప్పుడున్న వర్తమాన పరిస్థితుల్లో దౌర్జన్యం చేసేవాడు చెయ్యిపట్టుకొని నిలువరించాలి. రాజ్యాన్ని పాలించే రాజు ముందు ధైర్యంగా నిలబడి నిజం మాట్లాడేవాడే అసలైన ధైర్యశాలి" అన్నారు


పర్రైతు పరిస్థితి రావాలంటే పవన్ రావాలి 4

వివేకా హత్య కేసు నుంచి ప్రజల దృష్టి మరలించేందుకే పవన్‌పై విమర్శలు 5

ఈ దోపిడీ మాకొద్దు జగన్ ఇక వైసీపీకి గుడ్ బై జగన్ 6

వైసీపీ పార్టీకి ఇవే చివరి ఎన్నికలు 7


## గల్ఫ్ దేశాల జన సైనికులు, వీరమహిళల సేవలు అభినందనీయం



**న్యూస్ ( జనస్వరం )** : గల్ఫ్ దేశాలైన కువైట్, ఒమన్, ఖతర్, బహ్రెయిన్, సౌదీ అరేబియా, యూఏఈలో స్థిర పడిన జన సైనికులు, వీర మహిళలు తెలుగు రాష్ట్రాల ప్రజలకు చేస్తున్న సామాజిక సేవలు చాలా గొప్పవని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు గారు వెల్లడించారు. గల్ఫ్ దేశాల్లో స్థిర పడిన జన సైనికులు, వీర మహిళలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నాగబాబు గారు మాట్లాడారు. గతంలో కరోనా ఉధృతి సందర్భంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ఆక్సిజన్ సిలిండర్లు ఏర్పాటు చేయడం, లాక్ డౌన్ కారణంగా ఇబ్బందులు పడిన పేద వారికి నిత్యావసర వస్తువులు అందించడం, "నా సేన కోసం నా వంతు"కు, జనసేన పార్టీ కార్యక్రమాలకు చేయూత తదితర సామాజిక కార్యక్రమాలకు అందించిన సహకారం అమూల్యమైనదని నాగబాబు గారు అన్నారు. కేసరి త్రిమూర్తులు, చందక రామదాసు, కంచర శ్రీకాంత్ తదితరుల నేతృత్వంలో దాదాపు 600 మందికి పైగా జన సైనికులు, వీర మహిళలు గల్ఫ్ దేశాల్లో తెలుగు రాష్ట్రాల ప్రజలకు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని నాగబాబు గారు పునరుద్ఘాటించారు.

## ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలు అడ్డుకొంటే కేసులుపెడతారా? వైసీపీ ఇసుక దోపిడీని కచ్చితంగా నిలువరిస్తాం

**న్యూస్ ( జనస్వరం )** : వైసీపీ ముఖ్య నాయకుల నుంచి నియోజకవర్గ స్థాయి నాయకుల వరకూ ఇసుక దోపిడీ ప్రధాన ఆదాయ మార్గమైపోయింది. అడ్డగోలుగా ఇసుక, మట్టి తవ్వేస్తున్నా అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూస్తోంది. అక్రమ తవ్వకాలపై న్యాయ పోరాటం ద్వారానో, ప్రజా పోరాటం ద్వారానో అడ్డుకొంటున్న జనసేన నాయకులను తప్పుడు కేసులతో వేధిస్తున్నారు. మండపేట నియోజకవర్గం కపిలేశ్వరపురం మండలంలోని తాతపూడి దగ్గర గోదావరి తీరంలో అక్రమంగా ఇసుక, మట్టి తవ్వుతుండటంతో ఆ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జ్ శ్రీ వేగుళ్ళ లీలాకృష్ణ హైకోర్టులో పోరాడుతున్నారు. అక్కడి లంక భూముల్లో యధేచ్ఛగా ఇసుక, మట్టి తవ్వేస్తున్న విషయాన్ని న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ క్రమంలో శ్రీ లీలాకృష్ణతోపాటు మరో ముగ్గురు జనసేన కార్యకర్తలపై కేసులు నమోదు చేయడాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలి? దోపిడీని అడ్డుకొంటే కేసులుపెడతారా? అప్రజాస్వామికమైన ఈ అక్రమ కేసులపైకచ్చితంగా



న్యాయపోరాటం చేస్తాం. ఓ వైపు రెవెన్యూ అధికారులు అక్కడ అక్రమ తవ్వకాలు సాగుతున్నాయని చెబుతూనే ఉన్నారు. గోదావరి ప్రవాహాన్ని అడ్డుకొనేలా రోడ్డు వేసి మరీ తవ్వుతున్నారు అంటే దోపిడీ కోసం వైసీపీ నాయకులు ఏ స్థాయిలో బరి తెగిస్తున్నారో అర్థమవుతోంది. రాష్ట్రంలో సాగుతున్న ఇసుక, మట్టి దోపిడీని జనసేన పార్టీ కచ్చితంగా నిలువరిస్తుంది.

# ఉద్దానంపై రాష్ట్ర ప్రభుత్వం చెప్పేవి అన్నీ ఉత్తుత్తి మాటలే!

## ఎడిటోరియల్

*** కిడ్నీ రోగుల దయనీయ స్థితి**
*** 11 మండలాల్లో 35,000 మంది వ్యాధిగ్రస్తులు**
*** 4500 మంది మృతి చెందినా పట్టించుకోని వైనం**
*** కనీస చేయూత సైతం కరవు**
*** వైకాపా హామీలన్నీ నీటిమూటలే**
*** తల్లడిల్లుతున్న వేలాది కుటుంబాలు**
*** చీమ కుట్టినట్టయినా లేని జగన్ ప్రభుత్వం**
*** పరిశోధనలకు సైతం సహకరించని వైనం**

అది ఆంధ్రప్రదేశ్‌లో ఓ ప్రాంతానికి మాత్రమే చెందిన సమస్య కాదు... అంతర్జాతీయ సమాజాన్ని సైతం కలవరపరుస్తున్న దయనీయ పరిస్థితి! అది కేవలం కొన్ని మండలాలలో కనిపించే దుస్థితి మాత్రమే కాదు... ప్రపంచ పరిశోధకులకు కూడా పరిష్కారం దొరకని చిక్కు ప్రశ్న! అవడానికి కిడ్నీల వైఫల్యంతో తలెత్తుతున్న రోగమే... కానీ... అంతుపట్టని కారణాలతో ప్రపంచానికే అదొక సవాలు! అదే... పరిశోధకుల వాడుకలో "ఉద్దానం నెఫ్రోపతి"! వైద్య పరిభాషలో "క్రానిక్ కిడ్నీ డిసీజ్"!పేరేదైతేనేం... అంతుపట్టని విధంగా ఒకే ప్రాంతంలో వ్యాపిస్తున్న ఈ రోగం వల్ల ఇప్పటి వరకు 35,000 మంది వ్యాధిగ్రస్తులుగా మారారు. కుటుంబాలకు కుటుంబాలు ఈ వ్యాధి బారిన పడి ఉపాధి కోల్పోయి అణగారిపోతున్నారు. ప్రాణాలను సైతం కోల్పోతున్నారు. ఈ వ్యాధి గురించిన వివరాలను తెలుసుకోడానికి ముందు కొన్ని అంశాలు ప్రస్తావించుకోవాలి.
దీనిపై అంతర్జాతీయంగా ఎన్నో పరిశోధనలు జరిగాయి. ఇప్పటికీ జరుగుతున్నాయి.

*** ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం దీనిపై కలవరం వెలిబుచ్చుతోంది.**
*** ఎన్నో సంస్థల తరఫు నుంచి పరిశీలక బృందాలు ఈ ప్రాంతానికి వచ్చి కారణాలు తెలుసుకోడానికి ప్రయత్నిస్తున్నాయి.**

అయితే వీటన్నింటికన్నా ముఖ్యంగా చెప్పుకోవలసిన విషయం మరోటి ఉంది...అదేంటంటే... ఇంత జరుగుతున్నా జగన్ ప్రభుత్వం స్పందన మాత్రం అంతంతమాత్రం! ఆర్భాటమైన ప్రకటనలే తప్ప ఆచరణలో జరుగుతున్నది శూన్యం! హామీలే తప్ప బాధితులకు ఒరుగుతున్న ప్రయోజనం హీనాతిహీనం!! కారణం... నిర్లక్ష్యం! ప్రజల బాధలు పట్టని బాధ్యతారాహిత్యం!!!

*** ఏమిటీ ఉద్దానం? ఏమిటీ సమస్య?**

ఎటు చూసినా కొబ్బరి తోటలతో, జీడిమామిడి చెట్లతో, పనస, మామిడి సాగుతో, పంటపొలాలతో ఆహ్లాదకరమైన ఆకుపచ్చని వాతావరణంతో... మరో వైపు నాగావళి, వంశధార, మహేంద్ర తనయ నదుల గలగలలతో ఆకట్టుకునే ప్రాంతమే... ఉద్దానం. "ఉద్దానం" అంటే... ఉద్యానవనమని అర్థం. ఆ పేరుకు తగినట్టుగానే కనిపించే ఈ ప్రాంతంలో నివసించే ప్రజలను నిశితంగా పరిశీలిస్తే మాత్రం... ఆహ్లాదానికి బదులు ఆవేదనే ఎక్కువగా కనిపిస్తుంది. ఎవరి మొహం చూసినా ఏదో తెలియని దిగులు. ఏ ఇంట్లో చూసినా ఏమిటో అర్థం కాని దైన్యం. అందుకు కారణం ఆ ప్రాంతంలో అత్యధికులు అంతుపట్టని విధంగా కిడ్నీ వ్యాధికి గురవడమే. "అల్లా సికాకులం సివర వజ్రపు కొత్తూరు కాడ నుంచి ఇచ్ఛాపురం దాకా జనాలు సచ్చిపోతున్నారు. రోగులుగా మారిపోతన్నారు. ఎవురెవురో వత్తన్నారు. ఏటేటో అడుగుతన్నారు. కానీ ఓలూ సరైన కారణం సెప్పలేకపోతన్నారు... ఏంటో" అంటూ చెబుతుంటారు ఆ ప్రాంతానికి చెందిన అమాయకపు పల్లెటూరి జనం. అధికారులు, వైద్యులు, పరిశోధకులు, పరిశీలకులు, విదేశీయులు... ఇలా ఎందరెందరో అక్కడికి వచ్చి అందరినీ ప్రశ్నించి, వివరాలు రాసుకుని వెళుతుండడం అక్కడి ప్రజలకు అలవాటైపోయింది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా సరిహద్దుల్లో ఉండే శ్రీకాకుళం జిల్లా సోంపేట, కంచిలి, కవిటి, ఇచ్ఛాపురం, వజ్రపుకొత్తూరు, పలాస, మందస తదితర 11 మండలాలను కలిపి 'ఉద్దానం' అని వ్యవహరిస్తారు. ఈ ప్రాంత జనాభాలో అత్యధికులు కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారనే విషయం తొలిసారిగా 1990లో గుర్తించారు. అలా 2015 కల్లా 35,000 మంది



రోగులున్నట్టు బయటపడింది. దాదాపు 4500 మంది మరణించారు. అయితే ఈ ప్రాంతంలోనే ఈ వ్యాధి ఎందుకు వ్యాప్తి చెందుతోందో ఇప్పటి వరకు ఎవరూ కనిపెట్టలేకపోయారు. ఈ సమస్యపై ప్రపంచ ఆరోగ్య సంస్థ, "కారణాలు అతి తక్కువ తెలిసిన సమస్య ఇది. వైద్య ఆరోగ్య పరిశోధకులు మరింత దృష్టి పెట్టాల్సిన విషయం ఇది" అంటూ వ్యాఖ్యానించింది. దీనిపై అంతర్జాతీయంగా చర్చ జరిగింది. చైనాలోని హాంగ్‌కాంగ్‌లో 2013లో జరిగిన "ఇంటర్నేషనల్ కాంగ్రెస్ ఆఫ్ నెఫ్రాలజీ" సదస్సులో దీని గురించి చర్చించి, దీనికి "ఉద్దానం నెఫ్రోపతి" అనే పేరు పెట్టారు. అప్పటి నుంచీ ఇది ఉద్దానం సమస్యగా మారిపోయింది. ఇప్పటివరకు ఎందరో దీనిపై పరిశోధనలు చేశారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చి, హార్వర్డ్ యూనివర్సిటీ, కింగ్ జార్జి హాస్పిటల్, ఆంధ్రా యూనివర్సిటీ, డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ లాంటి ఎన్నో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఈ ప్రాంతానికి వచ్చి పరిశోధనలు, పరిశీలనలు జరిపారు. ఉద్దానం ప్రజల ఆహారపు అలవాట్లు, వాళ్ల పొలాల్లో వాడుతున్న ఎరువులు, రసాయనాలు, అక్కడి వారు తాగుతున్న నీటి వనరులు, ధూమపానం మద్యపానం లాంటి అలవాట్లు, తరచు వాడే మందులు ఇలా ఎన్నో కోణాల్లో ఇప్పటికీ పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. కానీ ఈ ప్రాంతంలోనే ఎందుకు కిడ్నీ వ్యాధులు విజృంభిస్తున్నాయనే విషయానికి సరైన కారణం మాత్రం ఇంతవరకు చెప్పలేకపోయారు.

*** నిర్లక్ష్యమే అసలు సమస్య**

అంతర్జాతీయ సమాజాన్ని సైతం కలవరపరుస్తున్న ఇంతటి సామాజిక సమస్యపై వైకాపా ప్రభుత్వం ఏం చేసింది? ఏం చేస్తోంది?? అని తరచి చూసుకుంటే... చేసింది శూన్యమనే చెప్పుకోవాలి. అందుకు ఉదాహరణేంటో చూద్దాం... సరిగ్గా మూడున్నరేళ్ల క్రితం ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర చేసిన సందర్భంగా... "కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రోగుల ప్రయోజనం కోసం ప్రతి ప్రాథమిక వైద్య కేంద్రంలోనూ డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తాం. ప్రాథమిక స్థాయిలో మందులు వినియోగించే ప్రతి బాధితుడికి నెలకు రూ.10,000 వంతున పింఛన్ ఇస్తాం" అంటూ హామీలు గుప్పించారు. ఆ తర్వాత ఆయన ముఖ్యమంత్రిగా అధికారం అందుకుని మూడున్నరేళ్లు అయింది. మరి ఆయన మాటలు నిజమయ్యాయా? అనేది పరిశీలిస్తే చాలు అసలు బండారం బయటపడుతుంది. గత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్ని డయాలసిస్ కేంద్రాలున్నాయో, ఇప్పుడూ అవే ఉన్నాయి. అంటే... జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ప్రతి పీహెచ్‌సీలోనూ డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్న హామీ గాలికి ఎగిరిపోయినట్టే. కేవలం ఒక్క మందస మండలం హరిపురంలో మాత్రమే ఒకటి పెట్టారు. గతంలో ఇక్కడి రోగుల కోసం దాదాపు 27 రకాల మందులను ఉచితంగా అందించేవారు. ఇప్పుడు అవి సక్రమంగా అందడం లేదు. మందుల పంపిణీ కోసం గతంలో ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయింపులు జరిపేవారు. ప్రస్తుతం రెండేళ్లుగా ఈ కేటాయింపులు నిలిపివేయడంతో రోగులకు మందులు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. ఇక పింఛన్ల సంగతి చూద్దాం. ప్రభుత్వ పరంగా వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న 114 గ్రామాల్లోనే 19,502 మంది కిడ్నీ రోగులున్నట్టు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. కానీ కేవలం 787 మందికే పింఛను అందుతోందంటే, మాటలకీ చేతలకీ ఎంత వ్యత్యాసముందో ఇట్టే అర్థమవుతుంది. డయాలసిస్ చేయించుకుంటున్న రోగులు సైతం వేలల్లో ఉండగా, పింఛన్ మాత్రం చాలా కొద్ది మందికి మాత్రమే అందిస్తున్నారంటే ఎంత మొక్కుబడిగా ప్రభుత్వం వ్యవహరిస్తోందో వేరే చెప్పనక్కరలేదు. కిడ్నీ రోగులకు తరచు వైద్య పరీక్షలు చేయించుకోవడం తప్పని సరి. అందుకోసం నెఫ్రాలజీ నిపుణులైన వైద్యులు అవసరం. కానీ ఈ ప్రాంతంలో వీరి కొరత వేధిస్తోంది. ఇక 19 ఆరోగ్య కేంద్రాలలో వైద్య పరీక్షలకు అవసరమైన 23 ఎనలైజర్లలో కేవలం ఆరు మాత్రమే పనిచేస్తున్న దుస్థితి. కానీ ఈ విషయాన్ని పట్టించుకునే నాథుడు లేక రోగులు నానా పాట్లూ పడుతున్నారు. అందుబాటులో వైద్య పరీక్షా కేంద్రాలు, చికిత్స సదుపాయాలు లేకపోవడంతో గ్రామాల నుంచి ఆ సౌకర్యాలు ఉన్న ప్రాంతాలకు వెళ్లాలంటే రోగులకు వేలకు వేలు ఖర్చవుతోంది. ఎలాగోలా ఆయా కేంద్రాలకు వెళ్లినా మందుల పంపిణీ లేకపోవడం, ఇంజెక్షన్లు బయట కొనుక్కోవలసి రావడంతో మరిన్ని వ్యయప్రయాసలకు రోగులు గురవుతున్నారు. ఇక పరిశోధన బృందాలకు సైతం వైకాపా ప్రభుత్వం నుంచి లభిస్తున్న సహకారం రిక్తహస్తమే. సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో పరిశోధనలను అర్థంతరంగా ఆపివేయాల్సిన వస్తోంది. ప్రపంచం దృష్టిని సైతం ఆకట్టుకుని కలవరపెడుతున్న ఈ సామాజిక సమస్యపై వైకాపా ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చూపిస్తోందనే ఆరోపణలు రోగుల నుంచే కాదు సర్వేసర్వత్రా వినిపిస్తున్నాయి. కానీ ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టయినా లేదు.

*** చిత్తశుద్ధి ఉంటే...**

ప్రజల బాధ పట్ల బాధ్యత ఉంటే అధికారం లేకపోయినా ఎంతో చేయవచ్చని జనసేన అధినేత పవన్ కల్యాణ్ నిరూపించిన విషయాన్ని ఉద్దానంలోని రోగులు ఇప్పటికీ చెప్పుకుంటారు. ఎందుకంటే ఇక్కడి సమస్య గురించి పెద్ద ఎత్తున చర్చ జరగడానికి, రోగులకు కల్పించాల్సిన సదుపాయాల గురించి ప్రభుత్వం కార్యాచరణకు పూనుకోడానికి ఆయనే ఒక విధంగా కారణమయ్యారు. ఎలాగంటే... 2017లో ఈ ప్రాంతంలో పర్యటించిన పవన్ కల్యాణ్ అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం దృష్టికి ఉద్దానం సమస్యను ప్రస్ఫుటంగా తీసుకువచ్చారు. ఆ తర్వాత ఆరు డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటవడంతో ఎంతో మంది రోగులకు ఊరట కలిగింది. హార్వర్డ్ నుంచి ప్రత్యేకమైన వైద్య పరిశోధన బృందాన్ని ఉద్దానం తీసుకురాగలగడంతో పాటు, వారితో కలిసి అప్పటి ముఖ్యమంత్రిని కలిసి సమస్య తీవ్రతను సరైన పంథాలో ఆవిష్కరించగలిగారు.

*** ప్రభుత్వం ఏమి చేయవచ్చు?**


ప్రగల్భాలే తప్ప పని చేయని వైకాపా ప్రభుత్వం నిజంగా ఉద్దానం ప్రజలకు మేలు చేయదల్చుకుంటే ఎన్నో విధాలుగా ఆదుకోవచ్చు.
*సాధ్యమైనన్ని డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి.
*ప్రతి మండలంలో వైద్యపరీక్షలు, చికిత్స జరిగేలా చర్యలు తీసుకోవాలి.
*ఉన్న ఊరి నుంచి వైద్య కేంద్రాలకు వెళ్లేందుకు వీలుగా రోగులందరికీ ఉచిత బస్ పాస్‌లు అందించాలి.
*రోగులకు సక్రమంగా మందులు అందించే చర్యలు చేపట్టాలి.
*పింఛను పథకాన్ని విస్తరించాలి.
*పరిశోధనలు మరింత ఊపందుకునేలా నిధులు కేటాయించాలి.
*జల కాలుష్యం వల్ల రోగం ప్రబల కుండా రక్షిత మంచి నీటి సరఫరా చేయాలి.
*పొలాల్లో రసాయనాల వినియోగాన్ని తగ్గించి రైతులను సేంద్రీయ సాగు విధానాలకు అలవాటు చేయాలి.
*ఉద్దానం ప్రాంతంలో పౌష్టికాహారాన్ని అందించే ఏర్పాటు చేయాలి.
ఇలా ఎన్నో రకాలుగా ఉద్దానం ప్రజలను ఆదుకోవచ్చు. కానీ మొద్దు నిద్రపోతున్న వైకాపా ప్రభుత్వం వీటిలో ఏ ఒక్కటీ సరిగా అమలు చేయడం లేదన్నది కఠోర వాస్తవం. అందుకు కారణం ఒక్కటే... ఉద్దానంలో ఉన్నది కిడ్నీ సమస్య! వైకాపా ప్రభుత్వానికి ఉన్నది బ్రెయిన్ సమస్య!!

# మైఫోర్స్ మహేష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**మదనపల్లి ( జనస్వరం )** : రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందు స్నేహం, పరస్పర సహాయకారం అనుబంధాన్ని సూచిస్తుందని జనసేన పార్టీ రాయల దక్షిణ కోస్తా పార్లమెంటరీ సమన్వయ కర్త మైఫోర్స్ మహేష్ అన్నారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు నిర్వహించే ముస్లిం మైనారిటీలకు ఎంజీ గ్రాండ్ నందు మైఫోర్స్ మహేష్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపవాస దీక్షల అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రకు సూచిక అని నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు వుండే ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనవాయితీ అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ నాయకులు మాట్లాడుతూ మైనారిటీలకు ఎంతో పవిత్రమైన రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఇచ్చి కుల, మతాలకు అతీతంగా ఆప్యాయంగా పలకరించే వ్యక్తి మైఫోర్స్ మహేష్ అని కొనియాడారు. అల్లాహ్ దీవెనలతో మైఫోర్స్ మహేష్ ఎల్లప్పుడూ సుసంపన్నంగా, ఆరోగ్యంగా ఉండాలని, రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. జనసేన పార్టీ కోసం నిరంతరం కష్టపడే జనసైనికులు జనసేన పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు సోను, అయాజ్, జాఫర్, సద్దాం, అప్సర్, సల్మాన్, పార్టీ ముఖ్య నాయకులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

# సందీప్ పంచకర్లతో జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ జూమ్ సమావేశం




న్యూస్ ( జనస్వరం ) : జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ ఆధ్వర్యంలో ఆ టీమ్ ఫౌండర్ సురేష్ వరికూటి అధ్యక్షతన, జనసేన పార్టీలో ఒక సాధారణ కార్యకర్తగా ప్రారంభించి తన పోరాట పటిమతో, అకుంటిత దీక్షతో, నియోజకవర్గంలోనే కాక అనేక ప్రాంతాలలో ఎన్నో సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ ఒక గొప్ప నాయకుడిగా ఎదిగి ఎందరో కార్యకర్తలకు ఆదర్శంగా నిలిచిన భీమిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డా.సందీప్ పంచకర్ల ముఖ్య అతిథిగా శనివారం జూమ్ సమావేశం నిర్వహించడం జరిగింది. తమ తమ దేశాల నుండి ఒక్కొక్కరిగా సేవలు అందించడం కంటే అందరూ సంఘటితమై ప్రపంచ వ్యాప్తంగా అన్ని టీంలు కలిసి ఒక్క టీంగా వెళ్ళాలి అనే ముఖ్యలక్ష్యంతో ఏర్పడినటువంటి "జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ – ప్రపంచ ఎన్నారైల కలయిక" నుండి వివిధ దేశాలకు చెందిన ఎన్నారై జనసేన నాయకులు మరియు వీరమహిళలు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. దాదాపు 15 దేశాలకు పైగా జనసేన నాయకులు ఈ జూమ్ సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న డా.సందీప్ పంచకర్లను వివిధ దేశాలకు చెందిన జనసేన నాయకులు పలు సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డా.సందీప్ పంచకర్ల మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నాగబాబు శుక్రవారం ఒక సమావేశం నిర్వహించారని ఆ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాయకులందరూ కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని, అందరికి ఆయన అందుబాటులో ఉంటానని తెలిపారని, జనసేన పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారని అన్నారు. ఇటీవల బూత్ కమిటీల కార్యాచరణ కోసం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కసరత్తులో భాగంగా సంజీవ్ ను నియమించారని ఆయన దానిపై గట్టిగా పనిచేస్తున్నారని తెలిపారు. ఉత్తరాంధ్రలో ఇప్పటికే శ్రీకాకుళం మండలాధ్యక్షుల నియామకం పూర్తయిందని మే నెలాఖరుకు మొత్తం ఉత్తరాంధ్ర మండల కమిటీల నియామక ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. ఎన్నారై నాయకులందరూ పలు నియోజకవర్గాలపై దృష్టి పెట్టకుండా వారి స్థితిగతులను బట్టి ఒక్కొక్క దేశానికి ఒక్కొక్క నియోజకవర్గాన్ని కాని ఒక్కొక్క జిల్లాను కాని అప్పజెప్పాలని ఎన్నారై నాయకులు అడిగినదానికి సమాధానంగా మంచి ఆలోచన అని దీనిని అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఎన్నారై నాయకులు యువతకు భరోసాగా స్కిల్ డెవెలప్మెంట్ కార్యక్రమాలు చేసి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగయ్యేలా చూస్తే బాగుంటుందని తెలుపగా జనసేన పార్టీ ఐటి చైర్మన్ మిరియాల శ్రీనివాస్ ఈ కార్యక్రమానికి ప్రణాళిక సిద్ధం చేసారని త్వరలో ప్రారంభిస్తారని తెలిపారు. మీడియాను బలోపేతం చేసేవిధంగా జనసేన సపోర్టర్స్ కి పార్టీ నుండి కొంత సహకారమందిస్తే బాగుంటుందని తెలుపగా అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. భీమిలి నియోజవర్గంలో జనసేన ప్రభావం ఎలా ఉందని అడగగా భీమిలిలో 2019 లోనే జనసేన పార్టీకి 24,248 ఓట్లు వచ్చాయని ఇపుడు భీమిలిలో ఓటింగ్ శాతం బాగా పెరిగిందని జనసేన పార్టీ ఖచ్చితంగా గెలిచే స్థానాలలో భీమిలి ఒకటి అని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జనసేనకు ఎలా ఉంది అని ప్రశ్నించగా 2024లో జనసేన ప్రస్తావన లేకుండా ప్రభుత్వ స్థాపన ఉండదని అన్నారు. సుమారు రెండు గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో జర్మనీ నుండి సురేష్ వరికూటి, సుధాకర్, లోకేష్ పెద్దిరెడ్డి, అశ్విన్ కుమార్ మత్తి, శివప్రసాద్ మత్తి, రత్నాకరం, శేషు కుమార్, రాజ్ కుమార్ చిక్కాల, సురింద్ర ఆవుల, క్రాంతి కిరణ్, భరత్, యూఎస్ నుండి శేఖర్ పిల్లా, కంబోడియా నుండి నవీన్ నవబోతు, కెన్యా నుండి ప్రవీణ్ మొగసాటి, ఆస్ట్రేలియా నుండి హేమ, రామకృష్ణ రావుల, సంతోష్, స్వీడన్ నుండి మహేష్, నైజీరియా నుండి ఈశ్వర్, సౌత్ కొరియా నుండి డా.నవీన్ కుమార్, యూఏఈ నుండి ఇంద్రనీల్ ముప్పిడి, సేచెల్లీస్ నుండి రమేష్ సేపేన, ఇండియా నుండి ప్రభావతి వసంతాల, యూకే నుండి నాగరాజు వద్రాణం, శంకర్ సిద్ధం, చందు సిద్ధం, పద్మజ రామిశెట్టి, అమల చలమలశెట్టి, బాల నల్లి, హరి పట్టెల, జగదీష్ గాజుల, జోజిబాబు గుబిలి, రాహుల ఆవుల, శ్రీనివాస్ కుల్సా, యర్రా, వెంకట్ అద్విక్, అవినాష్ నల్లమోతు, బాల, పవన్ పోతురాజు, రుద్ర, వెంకటేష్, శ్రీధర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## శేరిలింగంపల్లి జనసేన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

శేరిలింగంపల్లి నియోజకవర్గం, కో ఆర్డినేటర్ డాక్టర్.మాధవరెడ్డి ఆధ్వర్యంలో శనివారం జనసేన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. అసెంబ్లీ ఎన్నికల బరిలో జనసేన పార్టీ పోటీచేయనున్న నేపధ్యంలో ఈ సమవేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యకర్తల సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారం రాజలింగం కార్యకర్తలతో మాట్లాడుతూ పార్టీ యొక్క సిద్ధాంతాలను ప్రతి ఒక కార్యకర్త బలంగా ప్రజలలోకి తీసుకుని వెళ్ళాలి అని అన్నారు. సమస్యలపై కూడా దృష్టి సారించి పోరాటం చేసేలా సిద్ధ పడాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్రాక్షాయని, పుష్ప, అరుణ్, శ్రవణ్, సందీప్, లక్ష్మీనారాయణ, మాధవరావు, ప్రవీణ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నారీస్వరం

వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చి 4 ఏళ్ళు గడిచినా ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏదో కూడా చెప్పలేని అసమర్థత.

రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో కూడా చెప్పలేని అసమర్థ మంత్రి సంబంధిత శాఖను గాలికి వదిలేసి, అవాకులు చెవాకులు పేలేందుకు మాత్రం ముందు వరుసలో ఉంటారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి మాట తప్పిన వైనం. సినిమా టికెట్లు సామాన్యులకు అందుబాటులో ఉండడం కోసమే రేట్లు తగ్గిస్తున్నామని చెప్పి తిరుమలలో గదులను సామాన్యులకు ప్రతి సంవత్సరం జనవరి ఒకటవ తారీఖున నిరుద్యోగులకు వరంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి ఆ ఊసే ఎత్తని మడమ తిప్పేతనం. మద్యపానం నిషేధించడమే లక్ష్యంగా మద్యం రేట్లు పెంచుతున్నామని చెప్పి ఇప్పుడు ఆ మద్యమే ముఖ్య ఆదాయ వనరుగా మారింది అనేది జగమెరిగిన సత్యం. అన్నపూర్ణగా ప్రసిద్ధి చెందిన రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసి, కౌలు రైతులను, వారి ఆత్మహత్యలను పట్టించుకోని మోసపూరిత ప్రభుత్వం. రాయి, రప్పా, మన్ను, మిన్ను కాదేదీ దోపిడీకి అనర్హం. అభివృద్ధికి పాలసీలు చేయరు దోచుకునే దారుల కోసం పాలసీలు రూపొందించడం. మౌలిక సదుపాయాల కల్పన లేదు దారి తెన్ను లేదు అన్నట్లు రోడ్లన్నీ గుంతల మయం. ఆఖరికి చెత్త మీద కూడా పన్ను వసూలు చేస్తున్న చెత్త ప్రభుత్వం. విద్యుత్తు సంస్థల కు చెల్లించాల్సిన బకాయిలు టాప్ అప్ చార్జీల పేరిట, వసూలు చేస్తూ, విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచిన సామాన్యులకు భారం పెంచడం. నూతన విద్యా విధానం అంటూ పేదలకు అందుబాటులో ప్రభుత్వ పాఠశాలలు లేకుండా మూసి వేసి, విద్యార్థులను ఇబ్బంది పెట్టడం తప్ప చేసిన మంచి ఏముంది? ఫీజు రీ ఎంబర్స్మెంట్ లేదు, విదేశీ విద్యా స్కీముకి పేరు మార్చి ప్రచార ఆర్భాటమే కానీ నిధులు మంజూరు ఉండదు.

ప్రకృతి వనరులను సర్వ నాశనం కొండలు పిండి చేస్తూ, అడవులను నరికేస్తూ, మడ అడవులు ధ్వంసం కోర్టు చేత తిట్లు తినటం, రిషి కొండను తొలిచి విధ్వంసం కప్పి పుచ్చుకునేందుకు గ్రీన్ పరిచేంత అవివేకం పరిశ్రమలలో కాలుష్య నివారణలు చర్యలు లేవు, ప్రమాద నివారణ, పరిశ్రమల కు స్థితిగతులకు సమీక్షించుకునే ఆడిట్ లేదు. గ్రామ పంచాయతీల నిధులు, ఎస్సి, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మళ్లించి నవరత్నాల పేరిట మోసం చేయటం. స్కూల్స్, ప్రభుత్వ భవనాలకు, జాతీయ జెండా, జాతిపిత విగ్రహాలకు పార్టీ రంగులు వేసి న్యాయస్థానం మొట్టికాయలు వేస్తే మార్చటం ప్రజాధనం దుర్వినియోగం తప్ప ఒరిగింది ఏమి లేదు. దిక్కు, దశ లేని దిశ చట్టం, కేంద్రం రెండుసార్లు తిప్పి పంపినా, ఆమోదం లేకపోయినా రాష్ట్ర ప్రభుత్వం దాన్నే చట్టంగా ప్రచారం.

మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాల కేసుల్లో ఏపీ మొదటి 10 స్థానాల్లో ఉన్నా నిమ్మకు నీరెత్తినట్లు మౌనంగా ఉన్న ప్రభుత్వం. "గన్ కంటే ముందు జగన్ వస్తాడని" ప్రగల్భాలు అత్యాచారాలపై ప్రశ్నిస్తే తల్లిదండ్రుల పెంపకం ప్రస్తావించే మహిళ మంత్రులు. రక్షణకల్పించని అధికారం, బాధితులకు న్యాయం చేయని చట్టం చేసి ప్రచారం తప్ప పైసా ఉపయోగం లేదు. సొంత ఇంటి కల కన్న ప్రజలకు కడకంద్లు ఈ జగనన్న ఇళ్లు. స్థలం సేకరించటం, స్థలం కేటాయించటం, నిర్మాణానికి నిబంధనలు, నిర్మించాలని ఒత్తిడులు లోప భూయిష్ట విధానాలు వెరసి జనన్న ఇళ్లు పేదలకు కన్నీళ్లుగా మారిపోయింది. ఇక అప్పులు చేయటంలో కనిపించే అభివృది గ్రాఫ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటం లో కనిపించదు. ఏడాదిలో చేయాల్సిన అప్పును ఆరు నెలల్లో చేసేసి. వచ్చే ఆరు నెలలు అదనపు అప్పుల కోసం కేంద్రాన్ని అడగటమో, ఆస్తులు అమ్మటమో తాకట్టు పెట్టటమో చేయాలి. ఇదేమిటి అని ప్రశ్నిస్తే వ్యక్తిగత దూషణలు చేస్తారు తప్ప సరైన సమాధానం చెప్పలేని సమర్ధ ప్రభుత్వం, ప్రభుత్వం లో పదవులు అనుభవిస్తున్న మంత్రులు. చేసిన అభివృద్ధి ఉంటే చెప్పగలరు చేయని, అడ్రస్ లేని పనిని చెప్పలేక ఈ పాట్లు, అధిష్టానం మెప్పుకోసం చేసే సర్కస్ ఫీట్లు. ఈ లాంటి దుస్థితిలోకి వెళ్లిపోయిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని దేవుడే కాపాడాలి.

## చీపురుపల్లి నియోజకవర్గంలో జనవాణి – జన చైతన్య యాత్ర కార్యక్రమం



**చీపురుపల్లి ( జనస్వరం )** : గరివిడి మండలం కొత్తూరు గ్రామంలో బోడసింగి రామకృష్ణ , తవిటినాయుడు గ్రామ జనసైనికులు ఆధ్వర్యంలో 4 వ రోజు జనవాణి – జన చైతన్య యాత్ర లో భాగంగా కొత్తూరు గ్రామంలో ప్రతి గడపకు పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలను ఆశయాలను, మేనిఫెస్టో తీసుకెళ్లడం జరిగింది. మరియు ముఖ్యంగా రైతులకు రుణమాఫీ కల్పించమని, ఉన్నత చదువులు చదివిన ఉద్యోగాలు లేక ఖాళీగా ఉన్న నిరుద్యోగులు, ఉపాధి లేక కొందరు కుటుంబాన్ని వదిలి వేరే రాష్ట్రాలకు జిల్లాలకు తరలి వెళ్తున్నారు దీని పరిష్కరించమని గ్రామ ప్రజలు వారి సమస్యలను తెలియపరిచారు. అలాగే గ్రామంలో మాకు ఊహించని అశేషమైన ప్రజల స్పందన లభించింది ప్రతి ఒక్కరూ పవన్ కళ్యాణ్ గారికి ఒక అవకాశం ఇద్దాం అనే మాటే వినిపిస్తుంది గ్రామం మొత్తం ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు సహకారం లభించినందున పవన్ కళ్యాణ్ గారి తరపున కృతజ్ఞతలు ఇలాగే మిగిలిన నియోజకవర్గంలో ఉన్న గ్రామాల్లో కూడా పవన్ కళ్యాణ్ గారు సిద్ధాంతాలను ఆశయాలను సామాన్య ప్రజల కోసం ఆయన ఏం చేస్తారో అన్నది ప్రతి ఒక్కరికి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గం జనసైనికులు పెద్ది వెంకటేష్, అగురు వినోద్ కుమార్, గేడ్డి గొల్లబాబు, చందక బాలకృష్ణ, బాకూరి శ్రీను, పైడితల్లి, పైల ధనుంజయ, పంటల సత్యన్నారాయణ, మన్నెపూరి గణపతి, శంకర్, ఆకుల సత్య, గొర్లె రమణ, మీసాల రాంబాబు, మండాది రాంబాబు మరియు జనసైనికులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## రైతుల పరిస్థితి మారాలంటే పవన్ రావాలి : పత్సమట్ల ధర్మరాజు



**ఉంగుటూరు, (జనస్వరం)** : రాష్ట్రంలో అన్ని రంగాలు అధోగతి పాలయ్యాయని ముఖ్యంగా రైతాంగం మరింత ఇబ్బంది గురవుతున్నారని ఈ పరిస్థితి మారాలంటే పవన్ కళ్యాణ్ రావాలని ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు పేర్కొన్నారు. మంగళవారం గణపవరం మండలం ముగ్గళ్ల గ్రామంలో జనంలోకి జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఆక్వా వరి రైతులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. పంచాయితీలలో అభివృద్ధి లేక జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో గ్రామ పంచాయతీ వ్యవస్థ ఉందన్నారు. కనీసం మంచినీరు వ్యవస్థ కూడా సక్రమంగా అందించలేని స్థితిలో గ్రామపంచాయతీలు ఉన్నాయి సిమెంట్ రోడ్లు డ్రైన్లు నిర్మించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాయితీపరుడు పవన్ కళ్యాణ్ కు మద్దతు ఇచ్చి ముఖ్యమంత్రిగా చేస్తే గ్రామీణ ప్రాంతాలతో పాటు రైతన్నలు అభివృద్ధి చెంది అందరికీ ఉపాధి దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వంగా రఘు, తానేటి జోగేశ్వరరావు, ఎస్.అయ్యప్ప, పి శ్రీనివాసరావు, కొండబాబు, రేపాక కేశవ నాయుడు, ప్రభాకర్ రావు, బోరాల నారాయణ, దేవరపు లక్ష్మీ, గ్రామ అధ్యక్షుడు తిప్పిరి శెట్టి గోపాల్, చినిమిల్లి నరేష్, కాకర్లరాజేష్, మణికుమార్, పంజా గణేష్, కాకర్ల విజయ్, సిహెచ్ వరప్రసాద్, వీర్ల బాబి, దేవరపు చిన్ని, కే సుబ్బయ్య జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ గారి సేవా స్ఫూర్తితో చలివేంద్రం ఏర్పాటు చేసిన కొత్తపల్లి జనసేన యువత



**కొత్తపల్లి, (జనస్వరం)** : గత నాలుగు సంవత్సరాల నుండి కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలంలో ఎన్నో సేవా కార్యక్రమాలకు అడ్డాగా పేరుగాంచిన కొత్తపల్లి గ్రామం మరోసారి ముందుకు వచ్చారు. ప్రజలకు సేవ చేయుటకు మేం ఎప్పుడు ముందు ఉంటాం అని నిరూపిస్తూ ఎండలు తీవ్రత రోజురోజుకి పెరుగుతుండడంతో కొత్తపల్లి యువత డొక్కా సీతమ్మ గారి సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రజలకు తమ వంతు సాయంగా ప్రజల దాహం తీర్చుటకు కొత్తపల్లి సెంటర్ నందు "శ్రీ దాసాంజనేయ స్వామి వారి చలివేంద్రం" ప్రారంభించిన మొదటి రోజు సందర్భంగా ద్రాక్షా రసం పంపిణి చేసారు. అలానే వారంలో ప్రతి మంగళవారం మజ్జిగ పంపిణి చేస్తాము అని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి ముందుకు వచ్చిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ కానుక అందజేసిన గుడివాడ పట్టణ జన సైనికులు

**గుడివాడ ( జనస్వరం )** : పట్టణ స్థానిక ముబారక్ సెంటర్లో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరీమణులకు రంజాన్ కానుక మరియు చీరలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే నినాదంతో ఆంధ్రుల అన్నపూర్ణ శ్రీమతి డొక్కా సీతమ్మ గారి ఆశీస్సులతో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో గుడివాడ పట్టణంలో మేము చేస్తున్న సేవా కార్యక్రమాలు భాగంగా ఈరోజు ముబారక్ సెంటర్లో పవిత్రమైన రంజాన్ మాసంలో పేద, గొప్ప తేడా లేకుండా ప్రతి ముస్లిం రంజాన్ పండుగను ఆనందంగా నిర్వహించుకోవాలని ఆలోచనతో ముస్లిం సోదరీమణులకు రంజాన్ కానుక మరియు చీరలు అందజేయడం జరిగిందని అలాగే మనకున్న దానిలో పక్క వారికి కూడా సాయం చేసి కుల మతాలు భేదాలు లేకుండా మన రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడి అల్లా ఆశీస్సులు అందరికీ ఉండాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ మీరా షరీఫ్ గారు, అరుణ, నూనె అయ్యప్ప, గంట అంజి, దివిలి సురేష్, పందిళ్ళ శీను, నాగసాయి, చరణ్, శివ, మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం "ఇంటింటా జనసేన"



**అనంతపురం, (జనస్వరం)** : నియోజకవర్గంలోని వైఎస్సార్ కాలనీలో ప్రజలతో మమేకమై జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో... ఆ ఆశయాలను వివరిస్తూ స్థానిక ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన పార్టీ ఆవశ్యకతను, క్రియాశీలక సభ్యత్వ ఆవశ్యకతను జిల్లా ఉపాధ్యక్షులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, మురళీకృష్ణ, దేవరాయల విజయ్, వినోదం లోకేష్, భవాని నగర్ మంజునాథ్, బాల కార్తీక్, సాయి, ప్రవీణ్ కుమార్, నారాయణ నాయక్, హేమంత్ నాయక్, కళ్యాణ్, కర్ణ, ప్రసన్న నాయక్, రాజు, మహేష్ కుమార్, ప్రవీణ్ కుమార్, వెంకటకృష్ణ, ప్రణీత్ కుమార్, మహేశ్వర్ రెడ్డి ఈశ్వరయ్య, ఓబులేసు, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చీపురుపల్లిలో జనవాణి – జన చైతన్య యాత్ర



**చీపురుపల్లి, (జనస్వరం)** : చీపురుపల్లి నియోజకవర్గం గరివిడి మండలం చుక్కవలస గ్రామంలో సూరిబాబు, రమణ, వై.నాయుడు, ఎల్. గణేష్, ఎస్. గోపాల్ గ్రామ జనసైనికులు ఆధ్వర్యంలో 3వ రోజు జనవాణి – జన చైతన్య యాత్రలో భాగంగా చుక్కవలస గ్రామంలో ప్రతి గడపకు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ఆశయాలను తీసుకెళ్లడం జరిగింది. అలాగే గ్రామంలో మాకు ఊహించని అశేషమైన ప్రజల స్పందన లభించింది ప్రతి ఒక్కరూ పవన్ కళ్యాణ్ కి ఒక అవకాశం ఇద్దాం అనే మాటే వినిపిస్తుంది. గ్రామం మొత్తం ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు సహకారం లభించినందున పవన్ కళ్యాణ్ తరపున కృతజ్ఞతలు ఇలాగే మిగిలిన నియోజకవర్గంలో ఉన్న గ్రామాల్లో కూడా పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ఆశయాలను సామాన్య ప్రజల కోసం ఆయన ఏం చేస్తారో అన్నది ప్రతి ఒక్కరికి తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గం జనసైనికులు బొడసింగి రామకృష్ణ, వినోద్ కుమార్, గేడ్డి. గొల్లబాబు, చందక బాలకృష్ణ, బాకూరి శ్రీను, గొర్లె శ్రీను, వి. వాసు, బి. సూర్యారావు జనసైనికులు పాల్గొనడం జరిగింది.

## కలువాయి మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా



**వెంకటగిరి ( జనస్వరం )** : ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసం ఉపవాసాలు పాటిస్తూ భగవంతుని ప్రార్ధనలు చేస్తూ నెలరోజులు కొనసాగే ఉపవాసాల ప్రక్రియకు ముస్లిం సోదరులకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని పేద ముస్లింల కళ్ళల్లో ఆనందం నింపాలని కలువాయి జనసేన పార్టీ ఆధ్వర్యంలో వారికి ఈ రోజు రంజాన్ తోఫా ఇవ్వడం జరిగింది. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో జన సైనికులు ఎప్పుడు సేవ కార్యక్రమాలు చేస్తారని, 50 మంది పేద ముస్లిం కుటుంబాలను గుర్తించి వారికి కలువాయి మండల జనసైనికులు ఆధ్వర్యంలో రంజాన్ తోఫా అందించడం జరిగింది.

## వివేకా హత్య కేసు నుంచి ప్రజల దృష్టి మరలించేందుకే పవన్‌పై విమర్శలు



**ధర్మవరం ( జనస్వరం ) :** రాష్ట్రంలో తీవ్ర సంచలనం రేపిన వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసు నుంచి ప్రజల దృష్టి మరలించేందుకే వైసీపీ. మంత్రులు, ఎమ్మెల్యేలు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తున్నారని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. మంగళవారం చిలకం మధుసూదన్ రెడ్డి తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసు లో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తో పాటు మరికొందరి వైయస్ జగన్ కుటుంబానికి సంబంధించిన పేర్లు సిబిఐ విచారణలో బయటపడుతుండడంతో వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజల దృష్టిని మరలించేందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై అనవసర విమర్శలు చేస్తున్నారన్నారు. వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసు తెరపైకి వచ్చిన ప్రతిసారి సీఎం జగన్ మోహన్ రెడ్డి కేంద్రం నుంచి ఆంధ్రప్రదేశ్ కు రావలసిన పెట్టుబడుల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ తనస్త స్వప్రయోజనాల కోసం ఢిల్లీ యాత్ర చేపడుతున్నారని ఆరోపించారు. ఇటీవల తెలంగాణ మంత్రి హరీష్ రావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై విమర్శలు చేస్తే దానికి సరైన సమాధానం చెప్పలేక వైసీపి మంత్రులు వెనకడుగు వేస్తున్నారని ఇలాంటి తరుణంలో బాధ్యతగల రాజకీయ నాయకుడిగా పవన్ కళ్యాణ్ తెలంగాణ, ఆంధ్ర ప్రజల మనోభావాలు దెబ్బ తినకుండా వైసీపీ మంత్రులు విమర్శించాలని సలహాఇస్తే పాటించడం పోయి పవన్ కళ్యాణ్ పైనే రాజకీయంగా దాడి చేయడం వైసిపి నాయకులకు మంత్రులకు సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి ఓటమి భయంతో రాష్ట్రంలో ఇంటింటికి జగన్ స్టిక్కర్లను అతికిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఏం సాధించారని జగన్ స్టిక్కర్లు అతికిస్తున్నారని కనీసం ప్రత్యేక హోదా కూడా తీసుకురాని వైసీపీ ఎంపీలు, మంత్రులు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. సొంత చిన్నాన్ననే చంపిన కేసుతోపాటు, సొంత చెల్లెలు, తల్లి కే న్యాయం చేయలేని సీఎం జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఏం న్యాయం చేస్తారన్నారు. దేశంలోనే ధనిక ముఖ్యమంత్రిగా అక్రమాస్తుల సంపాదించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి అవినీతిలోనూ, భూకబ్జాల్లోనూ, అక్రమాల్లోనూ నెంబర్ వన్ గా నిలిచారన్నారు. మద్యపానాన్ని నిషేధిస్తామని హామీ ఇచ్చిన సీఎం జగన్మోహన్ రెడ్డి మద్యాన్ని రాష్ట్ర ఆదాయ వనరులుగా మార్చుకొని ప్రజలకు కల్తీ మద్యాన్ని అందిస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వంపై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే సరైన రీతిలో సీఎం జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్తారన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 20 మంది ఎంపీలను ఇస్తే కేంద్రం మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తామని సీఎం జగన్ మోహన్ రెడ్డి నాలుగేళ్లు గడుస్తున్నా ప్రత్యేక హోదా తేవడంలో వైఫల్యం చెందారని, తన స్వప్రయోజనాల కోసం కేంద్రం వద్ద సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట అవసరాలను గాలికి వదిలేసారన్నారు.

## సర్వేపల్లి నియోజకవర్గంలో జనం కోసం జనసేన కార్యక్రమం



**సర్వేపల్లి ( జనస్వరం ) :** సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలం మండలం తిరుమలమ్మపాలెం పంచాయతీలోని గిరిజన కాలనీ నందు 4వ రోజైన శనివారం జనం కోసం జనసేన కార్యక్రమాన్ని కొనసాగించిన సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు బొబ్బేపల్లి సురేష్ నాయుడు. ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో అట్టడుగున ఉన్నటువంటి గిరిజనులలో చాలా కుటుంబాలకు ఇప్పటికే రేషన్ కార్డు లేవు. ఆధార్ కార్డు, ఓటర్ కార్డులు లేని కుటుంబాలు ఉన్నాయి. సొంత ఇల్లు లేని కుటుంబాలు ఉన్నాయి. కనీసం పిల్లలకి వేసుకునే దానికి బట్టలు లేని గిరిజనులు ఉన్నారు. ఆర్థికంగా వెనకబడిన కులాలలో అట్టడుగున్నటువంటి గిరిజనులను ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా పూర్తిస్థాయిలో వారిని ఆదుకోలేదు. గిరిజన సంక్షేమానికి వచ్చే నిధులు వారికి పూర్తిస్థాయిలో వినియోగించడం లేదు. సర్వేపల్లి నియోజకవర్గంలో కనీసం వంద నుంచి 150 గిరిజన కుటుంబాలకు రేషన్ కార్డులు లేకపోతే ప్రతి కుటుంబానికి 10 కేజీలు లెక్కన బియ్యం అందించిన పార్టీ జనసేన పార్టీ. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ సర్వేపల్లి నియోజకవర్గం లో ఉన్నటువంటి గిరిజనులందరి పక్షాన నిలబడి పోరాడుతుంది. అదేవిధంగా వాళ్లందరికీ సొంత ఇల్లు, రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు ప్రభుత్వం నుంచి అందే వరకు పోరాడుతుంది. జనసేన పార్టీ 2024లో రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయం. సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రతి గిరిజన కుటుంబానికి న్యాయం చేస్తుందని చెప్పి ఈరోజు జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా వీళ్ళందరికీ కూడా మాటిస్తున్నామని అన్నారు.

## విజయనగరం 42 వ డివిజన్ లో ఇంటింటికి జనసేన గోడ పత్రికల అంటింపు



**విజయనగరం, (జనస్వరం) :** జనసేన పార్టీ సీనియర్ నాయకులు, విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు(బాలు) ఆధ్వర్యంలో స్థానిక కామక్షినగర్ లో అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న ఎస్సీ, బీసీ కాలనీలో మా నమ్మకం పవన్ – మా భవిత పవన్ అనే స్టిక్కర్లను జనసేన నాయకులు రవితేజ అందించిన గోడ మీద అంటించే చిన్న పోస్టర్లను అంటిచే కార్యక్రమాన్ని చేపట్టారు. కాలనీలో ఉన్న ప్రతీ ఇంటికీ తిరుగుతూ పోస్టర్లను అంటించారు. ఈ సందర్భంగా నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) మాట్లాడుతూ జగన్ పరిపాలనలో మా నమ్మకం నీవే జగన్ అంటూ ఇంటీంటికీ వైసీపి నాయకులు ప్రజల్లోకి వెళ్తున్నా ప్రజల్లో స్పందన లేదని, ప్రజలంతా పవన్ రావాలి పాలన మారాలి అని ఉత్సాహంగా అంటున్నారని, వైసిపి పాలన పై ప్రజలంతా విసుగు చెందారని, నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తున్న పవన్ కళ్యాణ్ కు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలంతా సంతోషముతో అంటున్నారని.. భవిష్యత్ లో పవన్ కళ్యాణ్ మాత్రమే ఆంధ్రప్రదేశ్ కు దిక్కని ప్రజలంతా అంటుండం ఎంతో శుభపరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు రాజు, శ్రీను పాల్గొన్నారు.

## సాక్షి దినపత్రిక వార్తల్లో వ్యక్తికి – జనసేన పార్టీకి సంబంధం లేదు



ఆముదాలవలస ( జనస్వరం ) : గత కొన్ని రోజులుగా పొందూరు మండలం, బురిడి కంచరాం గ్రామానికి చెందిన గులివెందుల అసిరి నాయుడు పై వస్తున్న ఆరోపణలలో భాగంగా, ఆయన జనసేన పార్టీ నాయకుడని, పొందూరు మండల జనసేన నాయకుడని వస్తున్న వార్తలను నియోజకవర్గ ఇన్చార్జి పేడాడ రామ్మోహన్ రావు గారు తీవ్రంగా ఖండించారు. జనసేన పార్టీని మండలంలో ఎదగకుండా చేయడానికి ఇది ఒక రాజకీయ ఎత్తుగడని ఆయన విమర్శించారు. ఆయనకు, పార్టీకి ఎటువంటి సంబంధం లేదని మండల అధ్యక్షులు యలకల రమణ గారు పత్రికా ప్రకటనలో తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆయన వ్యక్తిగత సమస్యలు కారణంగా ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని , ఆయన కనీసం మా పార్టీలో క్రియాశీలక సభ్యులు కూడా కారని ఈ ప్రకటనలో తెలిపారు. ఇటీవల సాక్షి పత్రికలో వేసిన వార్తలో "జనసేన నాయకుడు కిరాణా వ్యాపారి బలి" అని ప్రచురించారు. దయచేసి ఈ వార్తను సవరించుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మండల నాయకులు కొంచాడ చిన్నమనాయుడు, పొన్నాడ బాలకృష్ణ, కోంచాడ సూర్య, గార బాబూ రావు, వసంత్ కుమార్, గణేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పోతిన వెంకట మహేష్ ఆధ్వర్యంలో రంజాన్ కానుక పంపిణీ



**విజయవాడ, (జనస్వరం) :** పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ పోతిన వెంకట మహేష్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ ను పురస్కరించుకొని పేద సామాన్య ముస్లిం కుటుంబాలకు రంజాన్ కానుక పంపిణీ కార్యక్రమం చిట్టినగర్ మోతి మసీద్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కృష్ణాజిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, మైలవరం ఇంచార్జ్ ఇన్చార్జి, అక్కల రామ్మోహన్ రావు (గాంధీ), సెంట్రల్ నియోజకవర్గ నాయకులు బొలిశెట్టి వంశీ, ప్రముఖ న్యాయవాది పిల్లా శ్రీనివాసరావు, మోతి మసీద్ అధ్యక్షులు కాజా, నగర ఉపాధ్యక్షులు వెన్న శివశంకర్ కమల్ల సోమనాథం పాల్గొని ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం మత పెద్దలు రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారికి బట్టలు పంపిణీ చేశారు. 1200 మంది ముస్లింలకు 9 ఐటమ్స్ తో కూడిన రంజాన్ కానుక కిట్ ను అందజేశారు. (ఈ కిట్ లో కేజీ బాసుమతి బియ్యం, కేజీ గోధుమపిండి,1/2 కేజీ సేమియా, 1/2 కేజీ పంచదార, 200 గ్రాముల మంచి నూనె,10 గ్రాముల నెయ్యి, 50 గ్రాముల పసుపు,50 గ్రాముల కారం,1 చేతి సంచి) ఈ సందర్భంగా పాల్గొన అతిథులు, పోతిన మహేష్ ప్రతి ఒక్కరికి రంజాన్ శుభాకాంక్షలు జనసేన పార్టీ తరఫున, పవన్ కళ్యాణ్ తరపున తెలియజేశారు భగవంతుడు అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలని శుభాకాంక్షలు తెలియజేశారు. పోతిన మహేష్ ప్రతి సంవత్సరం పశ్చిమ నియోజకవర్గం జనసేన పార్టీ తరపున పేద, సామాన్య ముస్లిం కుటుంబాలకు రంజాన్ కానుక అందజేయడం జరుగుతుందని అదేవిధంగా మా జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ పశ్చిమ నియోజకవర్గంలోని దారుల్ వుర్లు హలేమా మదర్సా కు ఐదు లక్షల రూపాయలు చెక్ రూపంలో అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు కోరగంజి వెంకటరమణ అతిథులను వేదికపైకి ఆహ్వానించారు. మైనారిటీ నాయకులు షేక్ అమీర్ భాష, సయ్యద్ మొబినా, షేక్ షహినా, ఎస్.కరిముల్ళ, ఎస్.డీ కరిముల్ల, రఫీ తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అడ్డూరి తమ్మారావు, రెడ్డిపల్లి గంగాధర్, పొట్నూరి శ్రీనివాసరావు, సోమి గోవిందరావు, నల్లబిల్లి కనకారావు, సింగినం శెట్టి రాము, ఆకుల రవిశంకర్, నేమాల సంజీవరావు, పిల్ల వంశీ, ఏలూరు సాయి, శరత్, బొమ్మ రాంబాబు, తిరుపతి, అనూష, కూరాకుల సురేష్, ఎం.హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాలు చరిత్ర కలిగిన సెయింట్ జోసఫ్ స్కూలును ఎలా మూసి వేస్తారు

**నెల్లూరు , (జనస్వరం ) :** నెల్లూరులో సెయింట్ జోసెఫ్ స్కూల్ మూసివేతకు నిరసనగా పిల్లలు, తల్లిదండ్రులతో కలిసి స్కూలు వద్ద జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, ఉపాధ్యక్షులు బద్దెపూడి సుధీర్ ఆధ్వర్యంలో నిరసన తెలిపి కలెక్టర్, DEOకి అర్జీ ఇచ్చారు. నెల్లూరు సిటీ స్థానిక సెయింట్ జోసెఫ్స్ విద్యాసంస్థలు ఈ సంవత్సరం నుంచి మూసివేస్తారని, మీరు వేరే స్కూల్ చూసుకోవాల్సిందిగా నిర్వాహకులు తెలపడంతో దాదాపు 150 మంది విద్యార్థులు చదువుతున్న తల్లిదండ్రులు మూసి వేయడానికి ఒప్పుకోమని ప్రభుత్వం ప్రభుత్వ చర్యలు వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారికి మద్దతుగా జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ మాట్లాడుతూ...ఎయిడెడ్ స్కూల్ అభివృద్ధి గమనించడానికి వేసిన కమిటీ నిర్ధారించిన మూడు విషయాల్లో మొదటిది హ్యాండ్ ఓవర్ చేసుకోవటం. రెండవ విధానం స్కూల్లను



మూసివేసి టీచర్లను గవర్నమెంట్ హ్యాండ్ ఓవర్ చేసే విధానాలనే ఎన్నుకుంటున్నారు కానీ యధావిధిగా కొనసాగించేందుకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో జగన్ ప్రభుత్వం విఫలమైంది. నెల్లూరు సిటీ స్లమ్స్ లో ఉండే పేదలకు ఎంతోమందికి ఉచిత విద్యను అందించిన ఈ స్కూల్స్ మూసి వేయడం దారుణం. స్థానిక ఎమ్మెల్యే సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ ఈ విషయంలో వేడుక చూస్తున్నట్లుగా ఉన్నారు. ఈ ప్రాంతంలో గవర్నమెంట్ స్కూల్ ఏది? ఆల్టర్నేట్ లేకపోవడంతో వారందరూ వీధిని పడే పరిస్థితి ఉంది. సెయింట్ పీటర్ సెయింట్ జోసెఫ్ స్కూల్స్ నెల్లూరు హెరిటేజ్ వంటివి వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. స్కూల్ ని మూసి వేయడానికి కూడా ఒక ప్రణాళిక ఉంది కొత్త అడ్మిషన్ క్లోజ్ చేసి, ఎవరైతే చదువుతున్నారో వాళ్ళ విద్య పూర్తి అయిపోయేదాకా వెయిట్ చేయడం లేకపోతే వాళ్ళని వేరే స్కూల్ కి ఎండార్స్ చేయడం చేయాలి. అంతంత మాత్రం తెలివిగల ఈ తల్లిదండ్రులు అంత దూరం పోలేరు. ఎవరికి కూడా బయట ప్రైవేట్ స్కూళ్లలో ఫీజు కట్టే స్తోమత లేదు. దగ్గర్లో గవర్నమెంట్ స్కూల్ లేదు. విషయం కలెక్టర్, డీఈఓ దృష్టికి తీసుకెళ్లి స్కూల్ తీయకుండా ఉండేందుకు మా శక్తి మంచం లేకుండా కృషి చేస్తామని జనసేన పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ పిల్లల తల్లిదండ్రులతోపాటు జనసేనపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, సుధీర్ బద్దెపూడి, మౌనేష్, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, హేమచంద్ర యాదవ్, బన్నీ, వర, ఇబ్రహీం, నారాయణ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## లోకం మాధవి ఆధ్వర్యంలో యువ భరోసా కార్యక్రమం

**నెల్లిమర్ల ( జనస్వరం ) :** నియోజకవర్గ జనసేన నాయకురాలు లోకం మాధవి గారి ఆధ్వర్యంలో చేపట్టిన యువ భరోసా అనే కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం లోని పేద విద్యార్థిని విద్యార్థులకు



ఎంసెట్ రిజిస్ట్రేషన్ మరియు కోచింగ్ ఉచితంగా ఇవ్వదలుచుకున్నారు. దానిలో భాగంగానే ఏప్రిల్ 15 నుండి నియోజకవర్గంలోని సుమారు 250 పైచిలుకు విద్యార్థిని విద్యార్థులకు మిరాకిల్ కాలేజీలో ఉచితంగా ఎంసెట్ శిక్షణ తరగతుల ప్రారంభించారు. ఈరోజు అక్కడికి వెళ్లిన జనసేన నాయకులు లోకం ప్రసాద్ గారు అక్కడ ఉన్న విద్యార్థిని విద్యార్థులతో ముచ్చటించడం జరిగింది. లోకం ప్రసాద్ గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం మొదలు పెట్టడానికి ముఖ్య ఉద్దేశం నియోజకవర్గంలోనే పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి అని, మెరుగైన విద్యా ఉద్యోగాలు కనిపించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం మొదలు పెట్టామని శ్రీ లోకం ప్రసాద్ గారు తెలియజేశారు. విద్యార్థులకు ఎప్పుడు అండగా జనసేన నాయకురాలు శ్రీమతి లోకం మాధవి గారు ఉంటారు అని భరోసా ఇచ్చారు. ఆ తరువాత విద్యార్థులకు కావలసిన పుస్తకాలు మరియు మెటీరియల్స్ ని పంపిణీ చేశారు.

## ఈ దోపిడీ మాకొద్దు జగన్ – ఇక వైసీపీకి గుడ్ బై జగన్

**నెల్లూరు, (జనస్వరం) :** కోవూరు ఎం ఎల్ ఏ ప్రసన్న అనుచరులతో KGF కోవూరు గ్రావెల్ ఫ్యాక్షన్ నడిపిస్తున్నారంటూ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు బద్దెపూడి సుధీర్ కోవూరు నియోజక వర్గం, గ్రామదత్తంలో స్థానిక జనసేన కార్యకర్తలతో అక్రమంగా గ్రావెల్ తవ్వుతున్న ప్రదేశంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోవూరు నియోజక వర్గంలో కోట్లాది రూపాయల గ్రావెల్ అక్రమంగా తరలి పోతుంది. మొన్నటి దాకా కనిగిరి బెరిజర్వాయర్ వద్ద 30 అడుగుల మేర వంద ఎకరాల పైబడి అక్రమంగా తవ్వి ప్రజలు గమనించే సరికి ఇప్పుడు వంగల్లు నుంచి దారు మళ్లించి దోచుకుంటున్నారు. వీటి తరలింపుకి గ్రామాల రోడ్లు నాశనం అయ్యాయి. గ్రామాల కనెక్టివిటీ రోడ్లు ఒక 10 కిమీ కూడా వేసిన దాఖలాలు లేవు. కోట్ల రూపాయల ప్రజా ధనం దోచుకుని ఆ డబ్బుతో ఓటర్లను కొనుక్కోవాలని చూస్తున్నారే ప్రసన్న, ఎటు చూసిన దోపిడీలు దురాక్రమణలతో దశాబ్దాలు పాలించినా నియోజకవర్గ అభివృద్ధి శూన్యం. ఊరికి ముందు ప్రతిపక్షాలను విమర్శించే ప్రసన్న తన సొంత నియోజక వర్గంలో ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నారు. అనుచరుల దౌర్జన్యాలతో కనీసం ప్రశ్నించే వారే లేకుండా చివురింకుంటున్నారు. గ్రామాల్లో ఇంటింటికి కార్యక్రమం పోవాలనుంటే అక్కడుండే చిన్న కార్యకర్తలను కూడా అకారణంగా పోలీసులతో పిలిపించుకుని రోజంతా అక్కడే ఉండేట్లు



చేస్తున్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారు రానున్న రోజులలో మీ కుటుంబ పాలనకు చందా గీతం పాడుతారు. దురాక్రమణలకు గురైన ఎస్సీ, ఎస్టీ వెనుక బడిన వారి స్థలాలకు మీరు జవాబు చెప్పి తీరాలి. ఈ త్రవ్వకాల వాళ్ళ రేపు వరదలు వచ్చి కట్టలు తెగితే దాదాపు 10గ్రామాలు నీట మునుగుతాయి. నియోజక వర్గంలో జరుగుతున్న దోపిడీల గురించి సమగ్ర సమాచారం తో మా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు గారికి పంపుతామని. పర్యావరణ పరిరక్షణ మరియు ప్రజా ఆస్తులను దుర్వినియోగం నివారించాలంటే ప్రజా ప్రభుత్వం జనసేనకి మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, ఉపాధ్యక్షులు బద్దెపూడి సుధీర్, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, సాయి, షారూ, ఇబ్రహీం, మౌనేష్, షాజహాన్, కాసీఫ్, ఋషి, సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రావెల్ అక్రమ రవాణా అడ్డుకున్నందుకు వైసీపీ నాయకుల ఆరాచకం

**నెల్లూరు ( జనస్వరం ) :** కోవూరు నియోజకవర్గం కొడవలూరు గ్రామం దత్తం లో జరుగుతున్న అక్రమ గ్రావెల్ తవ్వకాలను స్థానికులు నిన్న రాత్రి అడ్డుకున్నారు వైసిపి నాయకులు నోటికొచ్చినట్లు దుర్భాషలాడుతూ స్థానిక గిరిజనులపై దాడి కి యత్నించారు. రాత్రి 10 గంటల 30 నిమిషాలకు స్థానిక పోలీసులు ఇద్దరినీ సమన్వయపరిచారు. ఈ రోజున కొడవలూరు పోలీస్ స్టేషన్లో గ్రామస్తులందరూ కలిసి గ్రావెల్ అక్రమ రవాణా పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మొన్న మీరు వచ్చి జనసేన పార్టీ తరఫున గ్రావెల్ తవ్వకాలను ప్రశ్నించటం చూసి ధైర్యంగా నిన్న రాత్రి గ్రావెల్ రవాణాను నిలిపాము. ఆడోళ్ళతో కూడా పచ్చి బూతులు మాట్లాడుతూ యానాదులు మీకెందుకురా ఈ గొడవలు అని తిట్టిపోశారు. మేము చల్లా యానాదులమే మమ్మల్ని చంపి మా శవాల మీద ఈ గ్రావెల్ తీసుకొని పోండి అని మేము మొండిగా నిలబడ్డాము. ప్రాణం పోయినా ఇక్కడి నుంచి లారీ పోనివ్వము..



పోలీసులకు రిపోర్ట్ ఇచ్చాము వైసిపి నాయకులు ఒత్తిళ్లు తెస్తున్నారు. మా ఇల్లు ఖాళీ చేపిస్తామని బెదిరిస్తున్నారు న్యాయపరంగా పార్టీ తరఫున మీరు అండగా నిలబడాలి అని జనసేన నాయకులు గునుకుల కిషోర్,సుధీర్ బద్దెపూడిని కోరారు. జనసేన పార్టీ తరఫున అండగా నిలబడతామని ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని న్యాయపరంగా గిరిజనులకు అండగా ఉండి జరగుతున్న అన్యాయాన్ని ప్రతిఘటిస్తామని జనసేన నాయకులు తెలిపారు.

## అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

**నెల్లూరు, (జనస్వరం) :** కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెంలోని వినాయక కాలనిలో కొద్దిరోజుల క్రితం అగ్నిప్రమాదం కారణంగా ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన గిరిజన కుటుంబాలకు, జనసేన పార్టీ ఆధ్వర్యంలో జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు బద్దెపూడి సుధీర్, జనసైనికులతో కలిసి నిత్యావసర సరుకులు,బియ్యం బస్తాలు అందజేశారు. ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న గిరిజనులకు ఇప్పటికి ఆధార్ కార్డులు లేకపోవడంతో, అన్ని ప్రభుత్వ పథకాలకు అర్హులై ఉండి కూడా ప్రభుత్వ పథకాలు అందకపోవడం బాధాకరం అన్నారు. కానీ కొందరికి మాత్రం ఓటర్ కార్డులు ఉన్నాయని, ఓట్లు కోసమే గిరిజనులను ఉపయోగించుకుంటూ, ప్రభుత్వ పథకాలు అందించకపోవడం దారుణమని, అధికారులు స్పందించి గిరిజనులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుని గిరిజనులకు పక్కా ఇల్లు కట్టించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు బద్దెపూడి సుధీర్, కార్యదర్శి ప్రశాంత్, మౌనేష్, హేమచంద్ర యాదవ్, ప్రసన్న, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పోరాటంతో డంపింగ్ యార్డ్ తరలింపు

**కృష్ణా ( జనస్వరం ) :** విసన్నపేట బస్టాండ్ సమీపంలో దశాబ్దాల కాలం పాటు ఉన్న డంపింగ్ యార్డ్ ను తరలించాలని జనసేన పార్టీ తరఫున కొద్దిరోజులుగా పోరాటం చేస్తున్న విషయం అందరికీ విదితమే. ఈ ఆదివారం కూడా జిల్లా నాయకులు ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, మండల అధ్యక్షులు షేక్ యాసిన్, మండల నాయకులు అధికారులు మీద డంపింగ్ యార్డ్ గురించి ఘాటుగా విమర్శలు చేసారు. డంపింగ్ యార్డు సమస్యపై విస్సన్నపేట రెవిన్యూ అధికారులు స్పందించారు. ఎట్టకేలకు నూజివీడు రాణి కళ్యాణ మండపం ఎదురుగా రెవెన్యూ వారు చూపిన ప్రభుత్వ స్థలంలో తరలించారు.. ఇకపై గ్రామంలో సేకరించిన చెత్తాచెదారాన్ని బస్టాండ్ వద్ద కాకుండా నూతనంగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ కు తరలించాలని ఎంపీడీవో ఎస్ వెంకటరమణ గ్రామపంచాయతీ ఈవో బి ఎస్ ఎస్ శ్రీనివాస్ ను ఆదేశించారు. దీంతో గ్రామ ప్రజలు ఆ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయానికి సహకరించిన ఉమ్మడి కృష్ణ జిల్లా ఉప అధ్యక్షులు బోలియా శెట్టి శ్రీకాంత్ కు మండల అధ్యక్షులు షేక్ యాసీన్, ఉపాధ్యక్షులు తేజ, ఉపాధ్యక్షులు అడపా శ్రీను, ప్రధాకర్యదర్శి మహేష్, ప్రధాకర్యదర్శి కస్తూరి సీతార తదితరులు పాల్గొన్నారు.



# హౌసింగ్ మంత్రి జోగి రమేష్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డ రెడ్డి అప్పల నాయుడు




**ఏలూరు ( జనస్వరం )** : పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిన్న ఒక పనికిమాలిన హౌసింగ్ మంత్రి ఏలూరు రావడం జరిగింది.. గత నాలుగు సంవత్సరాలుగా వారు ప్రజలకు ఇస్తామన్నా ఇల్లు నిర్మాణం ఎంతవరకు పూర్తి అయ్యాయో తెలుసు కోవడానికి వేలవేల పోతున్న హౌసింగ్ కాలనీ పరిశీలించడానికి హౌసింగ్ మినిస్టర్ జోగి రమేష్ రావడం జరిగింది.. అలా ఉండగా దాంట్లో కొన్ని పనికిమాలిన మాటలు పనికిమాలిన వాగుడు వాగడం తప్ప వారు చేసింది ఏమీ లేదు.. మీరు వచ్చి నాలుగు సంవత్సరాలు అయినా కూడా టిక్కో ఇల్లు పూర్తయిపోయినా పేద ప్రజలకు ఇవ్వకుండా వారిని మోసం చేసి వారివద్ద లక్షలాది రూపాయలు మున్సిపల్ కమిషనర్ని డిడిలు తీసిన పరిస్థితి ఉన్నప్పుడు కూడా వారికి అవి అందించకుండా ఇప్పుడు ఏదో అట్టహాసంగా జగనన్న కాలనీలో తిరిగి ప్రజలను మభ్యపెట్టడానికి నిన్న ఒక ట్రాన్స్ఫార్మర్ ఓపెనింగ్ కి వచ్చి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి పై అవాకులు చవాకులు పేలడం సరైన విధానం కాదని చెప్పి ఫ్రెండ్లీ మ్యాచ్ తెలంగాణకి మాకు అని చెప్పి గత 2019 ఎలక్షన్ లో ఫ్రెండ్లీ మ్యాచ్ అని చెప్పేసి వేలకోట్ల రూపాయలు కేసీఆర్ దగ్గర దండుకొని ఆరోజు గెలిచినటువంటి పరిస్థితి చూసాం.. పనికిమాలిన మంత్రులకి పనికిమాలిన ఎమ్మెల్యేలకు అడ్రస్ లు కావాలి గాని ఆధార్ కార్డులు అవసరం లేదా?? భారతదేశంలో ఒక చరిష్మా ఉన్న వ్యక్తి పవన్ కళ్యాణ్ గారికి ఆధార్ కార్డు అడ్రస్ అనేది అవసరం లేదని ఇంగిత జ్ఞానం ఈ పనికిమాలిన మంత్రికి తెలియకపోవడం గమనార్హం. నిన్న ఆయన వచ్చినా పని ఏంటో కూడా ఆయనకి తెలియదు.. ఈ నాలుగు సంవత్సరాలు ఏ మంత్రి ఏ పని చెయ్యాలో కూడా తెలియని పరిస్థితిలో ఉన్నాడు.. హౌసింగ్ లోన్లు వచ్చినటువంటి వారి యొక్క పరిస్థితి ని వసంత కృష్ణ ప్రసాద్ అడిగితే మీరు ఎంత పని వాడో అనేది అక్కడ తెలుస్తుంది.. ఇదివరకు మా ఆంధ్రప్రదేశ్ రండి మా సచివాలయాలు చూడండి.. మా రైతు భరోసా కేంద్రాలు చూడండి అని చెప్పి రైతు భరోసా కేంద్రాలు, మరియు ఆరోగ్య కేంద్రాలు ఏ విధంగా ఉన్నాయో ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ కూడా చూస్తూనే ఉన్నారు.. సచివాలయాలు చూస్తే ఈరోజు పంచాయతీలు మున్సిపల్ కార్యాలయాలు నిర్వీర్యం చేసి కేవలం సచివాలయాలని ప్రేకలాపాలుగా నిలిపిన చరిత్ర ఈ క్రిమినల్ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి మీద ఉంది..

మరి ఏలూరులో చూస్తే ఇక్కడ దాదాపుగా 6000 మంది దగ్గర డబ్బులు కట్టించుకొని ఎక్కువ నగదు కట్టించుకునే 50,000 60,000 లక్ష రూపాయలు పేరుతో డిడి తీయించుకొని ఎమ్మెల్యేలు మంత్రులు ఏం ఉద్ధరిద్దాం అని ప్రజల దగ్గరికి వెళ్తున్నారు.. పవన్ కళ్యాణ్ గారిపై సినిమా గ్యాప్ లో వీసా తీసుకొని విజిట్ చేయడానికి వస్తాడని అని చెప్పి రాబోయే ఎలక్షన్లలో ఎవరు వీసా తీసుకుంటారో ? ఎవరికి అడ్రస్ గల్లంతు అవుతుందో? ఎంతమందిని రాష్ట్ర ప్రజలు ఇంటికి పంపిస్తారో? ఎంతమంది జైలు పోతారో ? అనే విషయం మీ అందరికి తెలుసు కదా ఇప్పటికే అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి జైలుకు వెళ్లారు.. మీ నాయకులు కానీ ఎంపీలు కానీ అదేవిధంగా మీ ముఖ్యమంత్రి కూడా 16 నెలలు జైల్లో చిప్ప కూడు తిని వచ్చాడు.. మీరందరూ కూడా అదే బాపతికి చెందినవారు.. ఎటువంటి అవినీతి మచ్చ లేనటువంటి పవన్ కళ్యాణ్ గారు నీలాంటి పోరంబోకులకు భయపడే వ్యక్తి కాదు..ఈరోజు ఏలూరులో ఉన్నటువంటి శాసనసభ్యుడు ఈ నాలుగు సంవత్సరాలు ఏం అభివృద్ధి చేశారో మాకు తెలియదు గానీ కనీసం ఇక్కడ కట్టినటువంటి టిట్కో ఇల్లు ఇప్పించలేనటువంటి ఇలాంటి అసమర్ధ ఎమ్మెల్యేలను ఎన్నుకున్నటువంటి ప్రజల బాధపడుతున్నారు.

ఈరోజు 26వేల ఇల్లు ఇచ్చారని ఏలూరు నియోజకవర్గంలో చూసుకుంటే 35 వేల రూపాయలు బలవంతంగా మహిళ ఖాతాల్లోనుంచి లాగి లక్ష 80 వేల రూపాయలు సెంట్రల్ గవర్నమెంట్ వేస్తున్నటువంటి నిధులతో కనీసం పూర్తిస్థాయి ఇల్లను నిర్మాణం చేయలేకపోయారు.. కేవలం బేస్మెంట్లు వేసి పరిమితం చేసారు.. 2600 బేస్మెంట్ కూడా లేనటువంటి ఈ ప్రభుత్వం ఈ ఎమ్మెల్యేలు ఢిల్లీలో బిజెపి కాలు పట్టుకుంటారు.. నిన్నే మీ cs మీటింగ్ పెట్టి చెప్పింది విద్యా జీవన డబ్బులు ఇవ్వడానికి నిధులు లేక ఆర్థిక శాఖ విలవిలాడుతా ఉంది.. దానికోసమే వాయిదా వేసాము.. అని అదేవిధంగా మార్చి నెలలో ఎంప్లాయిస్ యొక్క జీతాలు చెల్లించడానికి ప్రభుత్వం వద్ద ఖజానా లేదు ? అందుకని ఎప్పుడు ఇస్తామో చెప్పలేము? కానీ మా ముఖ్యమంత్రి గారు కూడా లండన్ కి వెళ్లాల్సిన కార్యక్రమాన్ని కూడా వాయిదా వేసుకుని ఢిల్లీకి వెళ్లారు ? అవినాష్ రెడ్డి కేసులు కోసం ఢిల్లీ వెళ్తున్నారు..? ఇటువంటి పనికిమాలిన పనులు మానేసి ప్రజ ధనంతో మీరు కులుకుతున్నటువంటి మంత్రులు ఎమ్మెల్యేలు గానీ ప్రజలకు ఏం చేయాలి..? ఈరోజు జగనన్నే మా భవిష్యత్తు జగనన్నయ్యే మాకు దిక్కు స్టిక్కర్లు అంటించుకున్నటువంటి మీ దిక్కుమాలిన ప్రభుత్వం ? మీ దిక్కుమాలిన నిర్ణయాలు ? మీ పనికిమాలిన ఆలోచనలు ? ఈ ఐదున్నర కోట్ల మంది ప్రజల జీవితాన్ని నాశనం చేస్తున్నాయి.. అయినా మీకు ఇంకా బుద్ధి లేకుండా జనాల్లో ఏదో ఘనకార్యం చేసినట్లు సన్మానాలు చేయించుకుంటున్నారని ఎద్దేవా చేశారు..ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళనాని చెబుతున్నాడు ఏంటంటే డిసెంబర్ నెలలో కలుస్తాడట.. ? డిసెంబర్ నెలలో అన్ని ఇచ్చేస్తాడట..? అయ్యా ఆళ్ల నాని గారు ఇప్పటివరకు మీరు చేసింది ఏమీ లేదు..? మీరు కట్టిస్తున్నా ఆ టిక్కో ఇల్లు శిధిల వ్యవస్థకు చేరుతున్నాయని రెడ్డి అప్పలనాయుడు వైసీపీ ప్రభుత్వం పై విధంగా ఘాటుగా స్పందించారు.. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ సిరిపల్లి ప్రసాద్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్,ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కార్యదర్శులు కందుకూరి ఈశ్వరరావు,ఎట్రించి ధర్మేంద్ర, బొత్స మధు, అధికారి ప్రతినిధి అల్లు సాయి చరణ్, నాయకులు వీరంకి పండు, బొండా రాము నాయుడు, పసుపులేటి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి నియోజకవర్గంలో జనం కోసం జనసేన కార్యక్రమం

**సర్వేపల్లి ( జనస్వరం )** : జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తూ జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలియజేయడం జరిగింది. బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలైనా ఇప్పటికీ సొంత ఇల్లు, సరైన వసతులు లేని కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. అందులో అట్టడుగున్న ఉన్న గిరిజనులు ఉన్నారు. వారికి కనీసం ఉండటానికి ఇల్లు కూడా లేదు. అలాంటి పరిస్థితులలో గిరిజనులు ఉంటే ప్రభుత్వాలు మారిన పాలకులు మాత్రం వారి జీవితాలలో మాత్రం వెలుగులు నింపిన పరిస్థితులు లేవు. ఇప్పటికీ కాలువ గట్ల మీద, గుట్టల మీద, చెట్ల కింద నివాసం ఉంటున్నారంటే అంబేద్కర్ గారి రాజ్యాంగం ఎక్కడ అమలవుతుంది. మరి పేదల ఇల్లు కట్టిస్తామని నా మాటలు శుద్ధ మూటలుగా మిగులుతున్నాయి. కానీ ఇప్పటివరకు పేదలకు పూర్తి స్థాయిలో ఇల్లు నిర్మించిన దాఖలు లేవు. అయితే కాలువ గట్టున నివాసం ఉంటున్న గిరిజనులు ఎన్నో ఏళ్ల నుంచి



ఇక్కడ నివాసం ఉంటున్నారు. వాళ్లకి ఇళ్ల స్థలాలు ఇచ్చేమని చెప్పి చెప్పారు. కానీ అవి పెండింగ్లో ఉన్న భూములను ఇళ్ల స్థలాలుగా ఇచ్చి ఆశ చూపించి కోర్టులో పెండింగ్లో ఉంది అని చెప్పి చెప్పడం చాలా సిగ్గుతో కూడినటువంటి విషయం. ప్రభుత్వం ఇకనైనా సరే కళ్ళు తెరిచి ఏదైతే ఈ కాలువ గట్టు నివాసం ఉంటున్న పేద గిరిజనులకి ఉండటానికి సొంత ఇల్లును నిర్మించి ఇవ్వాలని చెప్పి మేము జనసేన పార్టీ నుంచి డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి, విజయ్, ప్రేమ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పార్టీకి ఇవే చివరి ఎన్నికలు : రైల్వే కోడూరు జనసేన నాయకులు

**రైల్వే కోడూరు ( జనస్వరం )** : అధికారంలోకి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అస్తవ్యస్తమైన హామీలతో దివాలా తీసిన విధానంతో బెంబేలెత్తిన వాళ్ళ పార్టీ అధిష్టానం. మా నమ్మకం జగన్ అనే స్టిక్కర్ ప్రతి ఇంటికి తగిలించే ప్రోగ్రాం చేస్తుందని జనసేన నాయకులు అన్నారు. వైసిపి పార్టీ ప్రజా పార్టీ కానందు వల్లే స్టిక్కర్ పార్టీగా మారిందని తెలియజేస్తున్నాము. మొన్నటిదాకా గుడులకు బడులకు రంగులు వేసే ప్రోగ్రామ్ని హైకోర్టు మొట్టికాయలు వేసి ఆపిన ఈరోజు స్టిక్కర్లు వేసే కార్యక్రమానికి తెర లేపారు. ఆంధ్రప్రదేశ్లో వైసీపీ పార్టీకి ఇవే చివరి ఎన్నికలని రైల్వే కోడూరు జనసేన పార్టీ తరఫున తెలియజేస్తున్నాం. ప్రజా ఆమోదం కోల్పోయిన ఈ వైసిపి పార్టీ ఇకమీదట అధికారంలో ఉండే హక్కు లేదని తెలియజేస్తున్నామని అన్నారు. ప్రజాక్షేత్రంలో స్టిక్కర్ పార్టీలకు స్థానం లేదని జనసేన ప్రభుత్వం లోకి రాగానే ప్రజా ప్రభుత్వంగా పరిపాలన అందిస్తామని కావున ప్రతి ఒక్కరు జనసేనకు అండగా నిలవాలని పిలుపునిస్తున్నాం. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరు పవన్ కళ్యాణ్ గారి నాయకత్వాన్ని బలపరిచే విధంగా సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాం.కార్యక్రమంలో మర్రి రెడ్డి ప్రసాద్, ఉత్తరాది శివకుమార్, వర్ధన గారి ప్రసాద్, ముత్యాల కిషోర్, అంకి శెట్టి మని, కొండేటి వెంకటరమణ, దళిత నాయకులు నగిరిపాటి మహేష్, కుప్పాల ధనుంజయ, గిరిధర్, రవిశంకర్, ప్రసాద్ పాల్గొన్నారు.



# జనసేన పార్టీ పాట గేయ రచయిత, గాయకులకు ఆర్థిక సహాయం

పుట్టపర్తి ( జనస్వరం ) : జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి పైన జనసేన పార్టీ పైన రచయిత శ్రీనివాసులు మరియు గాయకులు అంజి పాట రాసి కొత్తచెరువు జనసేన పార్టీ కార్యాలయంలో పూల శివప్రసాద్ ఆధ్వర్యంలో విడుదల చేయగా, ఎంతో విజయవంతమైంది సందర్భంగా వారికి జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సన్మానించి వారు రాయబోతున్న నూతన పాటకు ఆర్థిక సహాయంగా 10,000 రూపాయలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా పూల శివప్రసాద్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారి వారాహి యాత్ర పైన వ్రాయబోతున్న నూతన పాట కూడా తో విజయవంతం కావాలని తెలియజేస్తూ వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో గేయ రచయిత శ్రీనివాసులు, గాయకులు అంజి, కొత్తచెరువు మండల అధ్యక్షులు పూల శివప్రసాద్,పూల వెంకటేష్, మెడపురం సల్లప్పా, ఓబిరెడ్డి ముత్యాల కరుణాకర్, దొడ్డిగుంట నరేంద్ర భూపతి, గూడా మధు, ముత్త నరేంద్ర, పూల రెడ్డప్ప, సోలంకల రాజా, శ్రీనివాసులు అయ్యా నవీన్ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

